www.kalamjyothi.com

# కలంజ్యోతి

రేపటి కోసం

ఆదివారం

30 మార్చి 2025






www.kalamjyothi.com


# కలంజ్యోతి

రేపటి కోసం

ఆదివారం

30 మార్చి 2025

విలేఖరులు కావలెను




కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రిబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9494 009 003



# ఖర్చుకు వెనకాడొద్దు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- ప్రజావసరాలకు అనుగుణంగా లింక్ రోడ్లు
- భవిష్యత్ అవసరాలకు తగినట్లు విస్తరణ, రోడ్లు నిర్మించాలి
- హెచ్ఆర్డీసీఎల్ సమీక్షలో సీఎం

కలంజ్యోతి, హైదరాబాద్ :

హైదరాబాద్ నగరంలో ప్రజావసరాలకు అనుగుణంగా అనుసంధాన (లింక్) రోడ్ల నిర్మాణం చేపట్టాలని, ఈ విషయంలో ఖర్చుకు వెనకాడొద్దని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాజధాని నగరంతో పాటు హెచ్ఎండీఏ పరిధిలో హైదరాబాద్ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (హెచ్ఆర్డీసీఎల్) ఆధ్వర్యంలో చేపడుతున్న అనుసంధాన రహదారుల నిర్మాణం, విస్తరణపై ఐసీసీసీలో శనివారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 49 రోడ్ల నిర్మాణం, విస్తరణపై అధికారులకు పలు సూచనలు చేశారు. వివిధ ప్రాంతాల మధ్య అనుసంధానత పెంచడం, ప్రజలు ఎటువంటి అవాంతరాలు లేకుండా రాకపోకలు సాగించేందుకు వీలుగా రహదారుల నిర్మాణం ఉండాలని సీఎం ఆదేశించారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. అనుసంధాన రహదారుల నిర్మాణం, ప్రస్తుతం ఉన్న రహదారుల విస్తరణ విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆయా రహదారుల నిర్మాణంతో ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోవడంతో పాటు వారికి సమయం కలిసి వచ్చేలా ఉండాలన్నారు. ఈ క్రమంలో అదనపు భూసేకరణకు కొంత అధిక వ్యయమైనా వెనుకాడవద్దని సీఎం స్పష్టం చేశారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాసరాజు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శులు వి.శేషాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దానకిశోర్ పాల్గొన్నారు.

చీకట్లు కమ్ముకున్న బతుకుల్లో
చిరు కాంతులను వెదజల్లేలా
కొంగొత్త ఆశయాలకు
అంకురార్పణ గావించాలి..!

వాడిపోతున్న అనుబంధాలకు
కొత్త ఊపిరి పోసేలా
మమతానురాగాలను పూయించి
శాశ్వతమైన బంధాలుగా మార్చాలి..!

వెలవెల బోతున్న ప్రకృతి
శోభాయమానంగా శోభిల్లేలా
మార్పుకు శ్రీకారం చుట్టి
నవవసంతానికి
నాంది పలకాలి..!

కష్టాల కొలిమి కాలుతున్న సర్వ
శుభాలు చేకూరేలా సంయమనం
పాటించి జీవితాన్ని -సార్థకం
చేసుకోవాలి..!

ఒడలిపోయిన దేహాలు
ఉజ్వలంగా వెలుగొందేలా
సంతోషాల సత్తువనిచ్చి
మనసును ఉగాది ఉషస్సులతో
నింపుకోవాలి..!

పాఠకులకు, ప్రకటన కర్తలకు,
శ్రేభిలాషులకు, బంధుమిత్రులకు

విశ్వావసు
నామ సంవత్సర
శుభాకాంక్షలు



రమేష్ పెండ్యాల
ఎడిటర్, కలంజ్యోతి
9494 009 003

## ఛత్తీస్‌గఢ్ అడవుల్లో తుపాకుల మోత

3లో

ఎన్‌కౌంటర్‌లో 17మంది నక్సల్స్ మృతి





3లో

## బీసీల జనాభా తగ్గించారు

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

# బీసీల జనాభా తగ్గించారు

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**కలంజ్యోతి, కామారెడ్డి :**

బీసీల బిల్లులను కేంద్రం ప్రభుత్వం ఆమోదించేలా బీజేపీ నేతలు ఒత్తిడి తేవాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. రాష్ట్ర చట్టసభలు ఆమోదించిన బీసీ బిల్లుల స్థితిపై ప్రభుత్వం ప్రకటన చేయాలని కోరారు. ఈ బిల్లులను కేంద్రం ఆమోదించడంపై కాంగ్రెస్, బీజేపీ పార్టీలు సమాధానం చెప్పాలని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల జనాభా 52 శాతం అని తేలిందని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. తెలంగాణ జాగృతి , యునైటెడ్ పూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో కామారెడ్డిలో ఇవాళ (శనివారం) బీసీ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కవిత హాజరయ్యారు. రౌంట్ టేబుల్ సమావేశంలో ఎమ్మెల్సీ కవిత కీలక వ్యాఖ్యలు చేశారు.

**ఎంబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి..**

కాంగ్రెస్ చేసిన కులసర్వే ద్వారా బీసీల జనాభా తగ్గించి.. ఓసీల జనాభాను పెంచారని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. గ్రామాలు, కులాల వారీగా రేవంత్ ప్రభుత్వం జనాభా లెక్కలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ఎందుకు బయటపెట్టడం లేదని రేవంత్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎంబీసీ కులాలకు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని అన్నారు. ఇంత వరకు ఎంబీసీ మంత్రిత్వ శాఖ ఎందుకు ఏర్పాటు చేయలేదని నిలదీశారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో కేవలం రాజకీయ రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని తెలిపారు. కానీ తమ పోరాటం వల్ల విద్యా, ఉద్యోగ రంగాల్లో కూడా ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లను పెంచుతూ చట్టాలు చేసిందని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు.



# కొల్లాపూర్ లో ఆర్టీసీ బసులను ప్రారంభించిన మంత్రి జూపల్లి

**కలంజ్యోతి, నాగర్ కర్నూల్ :** కొల్లాపూర్ నియోజకవర్గంలోని మారుమూల గ్రామాలకు రవాణా సౌకర్యం కల్పించాలనే సంకల్పంతో మంత్రి జూపల్లి కృష్ణారావు 10 నూతన ఆర్టీసీ బస్ లను కొల్లాపూర్ డిపోకు మంజూరు చేశారు. శనివారం కొల్లాపూర్ బస్ స్టాండ్ లో 10 బస్ లను మంత్రి జూపల్లి ప్రారంభించారు. కొల్లాపూర్ డిపో కు బసులను మంజూరు చేయడంపై నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కొల్లాపూర్ ఆర్డీఓ, డిపో మేనేజర్, ఆర్టీసీ అధికారులు, కొల్లాపూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# మైనార్టీల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కృషి

## ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి

### నాగర్ కర్నూల్ లో ఇఫ్తార్ విందు

**కలంజ్యోతి, నాగర్ కర్నూల్ :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్స్ లో రాష్ట ప్రభుత్వం తరుపున నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ . కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ.. పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లింలు నిష్టతో కఠిన ఉపవాసాన్ని ఆచరిస్తారని పేర్కొన్నారు. ఈ రంజాన్ మాసం సమాజంలో సామరస్యాన్ని, సంతోషాన్ని, సౌభ్రాతృత్వాన్ని పెంపొదిస్తుందని తెలిపారు. ముస్లింలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి సంక్షేమం కోసం ప్రభుత్వం తోడ్పడుతుందని తెలియజేశారు. మైనారిటీలకు 200 కుట్టు మిషన్లు ప్రభుత్వం తరపున అందజేస్తామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, మాజీ కౌన్సిలర్ శ్రీను, అధికారులు, మున్సిపాలిటీ కమిషనర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్, తిరుపతి గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






## ఛత్తీస్‌గఢ్ అడవుల్లో

# తుపాకుల మోత

### ఎన్ కౌంటర్‌లో 17మంది నక్సల్స్ మృతి

- సుక్మా, దంతేవాడ సరిహద్దులో నక్సల్స్ ను చుట్టుముట్టిన బలగాలు
- పర్యవేక్షిస్తున్న డీఐజీ కశ్యప్

**రాయ్ పూర్:** ఛత్తీస్ గఢ్ లో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. శనివారం ఉదయం భద్రతాదళాలు, నక్సలైట్లకు మధ్య జరిగిన కాల్పుల్లో 17 మంది నక్సలైట్లు హతమయ్యారు. ఎన్ కౌంటర్ కొనసాగుతున్నట్లు డీఐజీ కమ్లోచ్ కశ్యప్ ప్రకటించారు. సుక్మా, దంతేవాడ సరిహద్దు కేరళపాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉపంపల్లిలో డీఆర్జీ, సీఆర్పీఎఫ్ సైనికులకు కూంబింగ్ సందర్భంగా నక్సలైట్లు ఎదురయ్యారు. దీంతో వ్యూహాత్మకంగా వ్యవహరించిన భద్రతా బలగాలు వారిని చుట్టుముట్టి లొంగిపోవాలని హెచ్చరికలు జారీ చేశారు. అయినా నక్సలైట్లు కాల్పులకు పాల్పడడంతో ఎదురు కాల్పుల్లో 17 మంది నక్సలైట్లు హతమయినట్లు, వారి వద్ద నుంచి పెద్ద సంఖ్యలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు డీఐజీ వివరించారు. ఆ ప్రాంతంలో ఇంకా పెద్ద ఎత్తున నక్సల్స్ ఉండే ఆస్కారం ఉండడంతో ఆ ప్రాంతాన్నంతా జల్లెడపడుతున్నట్లు తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. 2025లో బస్తర్ రేంజ్ లోనే వందమంది నక్సలైట్లను ఎన్ కౌంటర్ లో మృతి చెందారు.



# వాతావరణ కాలుష్యం, పారిశుధ్యంపై అవగాహన సదస్సు

**కలంజ్యోతి, నర్సాపూర్ :** బీవీ రాజు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బీవీఆర్ఐటీ) ఇంజినీరింగ్ కళాశాల సౌజన్యంతో కెమికల్ ఇంజినీరింగ్ విభాగం విజయవంతంగా ఐక్యరాజ్య సమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (యూఎన్ ఎస్డీజీ) పై 8వ, 9వ తరగతి విద్యార్థుల కోసం అవగాహన సదస్సు నర్సాపూర్ లోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో నిర్వహించింది. ఈ కార్యక్రమం విద్యార్థులకు ప్రపంచ సుస్థిరత సవాళ్ల (సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్) గురించి అవగాహన కల్పించడం, మెరుగైన భవిష్యత్తు కోసం దోహదపడేలా వారిని ప్రేరేపించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమంలో, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ వి.శ్రావణి సమీరా, బీవీఆర్ఐటీ కెమికల్ ఇంజినీరింగ్ విభాగం విద్యార్థులు, 17 యూఎన్ ఎస్డీజీల ప్రాముఖ్యతను విద్యార్థులకు నిజ జీవిత ఉదాహరణలతో వివరించారు. వాతావరణ కాలుష్యం, శుభ్రమైన నీరు, పారిశుధ్యం, బాధ్యతాయుతమైన వినియోగం, నాణ్యమైన విద్య వంటి కీలక అంశాలపై దృష్టి సారించిన ఈ కార్యక్రమం, లక్ష్యాలను సాధించడంలో విద్యార్థుల పాత్ర గురించి అవగాహన కల్పించింది. కార్యక్రమంలో భాగంగా, చిత్రలేఖన పోటీ, క్విజ్ పోటీని కూడా నిర్వహించింది. పోటీలలో విజేతలైన విద్యార్థులకు సుస్థిరతా అంశాలతో వారి ప్రమేయాన్ని గుర్తిస్తూ ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ ప్రిన్సిపాల్ సీహెచ్ విట్టల్, బీవీఆర్ఐటీ డైరెక్టర్ డాక్టర్ కే.లక్ష్మీప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.సంజయ్ ధూబే, కళాశాల మేనేజర్ బాపిరాజు, కెమికల్ ఇంజినీరింగ్ విభాగ అధిపతి డాక్టర్. భాను రాధిక, శ్రావణి సమీర, హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.



## వాణినికేతన్ హైస్కూల్లో ఉగాది, రంజాన్ వేడుకలు

**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** మండల కేంద్రంలోని వాణినికేతన్ హైస్కూల్లో ముందస్తు ఉగాది, రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ఆవరణలో శనివారం షెడ్రుచుల సమ్మిళితమైన ఉగాది పచ్చడిని తయారుచేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. ముందస్తు రంజాన్ సందర్భంగా విద్యార్థుల ప్రత్యేక ప్రార్థనలు, ఇఫ్తార్ విందు కొనసాగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పండుగలు మనుషుల ఆలోచన విధానంలో మార్పులు తీసుకువస్తాయన్నారు. పండుగల గొప్పతనం గురించి విద్యార్థులకు తెలియజేయాలనే లక్ష్యంతో కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనిధి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాజు, సంతోష్, రమేష్, తిరుపతి, సుమంగళి, శోభ, మహాలక్ష్మి, రేఖ, లావణ్య, సునంద, కళ్యాణి, ఉష, రేణుక, జలజ, మౌనిక, స్వాతి, షమీమా, పద్మ, శాంతలతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** మండలంలోని నర్సక్కపేట గ్రామంలో సీసీ రోడ్డు పనులను మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాలు మేరకు ఏలేటి మాధవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏలేటి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పుట్ట నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులు ముత్యం తిరుపతి, కార్యదర్శి బెంద్రం మైపాల్ రెడ్డి, ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షులు గొర్రె మహేష్, కీర్తి నర్సయ్య, నాయిని మల్లారెడ్డి, ఆసాని మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మల్లయ్య, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



## కూచుకుళ్లకు జర్నలిస్టుల కృతజ్ఞతలు

**కలంజ్యోతి, నాగర్ కర్నూల్ :** అసెంబ్లీలో జర్నలిస్టుల కోసం ఇళ్ల స్థలాల కేటాయింపును లేవనెత్తిన ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డికి టీయూడబ్ల్యూజే ఐజేయూ నాగర్‌కర్నూల్ నియోజకవర్గ కమిటీ, నాగర్‌కర్నూల్ ప్రెస్ క్లబ్ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జర్నలిస్టులు పుష్పగుచ్ఛం అందించి, మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూచుకుళ్ల మాట్లాడుతూ అసెంబ్లీలో మాత్రమే కాకుండా, సంబంధిత శాఖ మంత్రితో వ్యక్తిగతంగా మాట్లాడినట్లు తెలిపారు. జర్నలిస్టులకు ఇళ్ల కేటాయింపులో ప్రాధాన్యత కల్పించనున్నట్లు కూడా మంత్రి హామీ ఇచ్చారని ఎమ్మెల్యే వెల్లడించారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు పలుస విజయ్ గౌడ్, పుట్టపాగ వెంకట స్వామి, కందికొండ మోహన్, కొండకింద మాధవరెడ్డి, సందు యాదగిరి, ధర్వేష్, జంగిటి రామ్ ప్రకాష్ పాల్గొన్నారు.

# జై బాపు.. జై భీమ్.. జై సంవిదాన్ ప్రారంభం

- ఏఐసీసీ, టీపీసీసీ ప్రతినిధులు హాజరు
- సంవిధానం రక్షణకు కార్యకర్తలతో ప్రతిజ్ఞ..
- 312 మందికి రూ.3.10కోట్ల సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ



**కలంజ్యోతి, జగిత్యాల :** జగిత్యాల పట్టణంలోని ఇందిరాభవన్‌లో కాంగ్రెస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జై బాపు.. జై భీమ్.. జై సంవిదాన్ జగిత్యాల జిల్లాస్థాయి సన్నాహక సమావేశాన్ని శనివారం నిర్వహించారు. భారత రాజ్యంగాన్ని రక్షించాలని, హక్కులను కాపాడాలని జై బాపు జై భీమ్ జై సంవిదాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ చేపట్టింది. జిల్లా పరిశీలకులు, రాష్ట్ర గ్రంథాలయ



సంస్థ చైర్మన్ రియాజ్, టీ పీసీసీ ప్రతినిధి అవేజ్, రుద్ర సంతోష్ హాజరయ్యారు. సంవిధాన రక్షణ కోసం,హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించాలని, కార్యకర్తలు, నాయకులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమ నిర్వహణను వివరించారు. జై బాపు జై భీమ్ జై సంవిదాన్ కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన తీసుకెళ్ళాలని సూచించారు. భారత సంవిధాన రక్షణ కు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ప్రజల హక్కులను కాపాడేందుకు నాలుగు దశాబ్దాలుగా ప్రజల గొంతుకగా నిలిచానని, పార్టీ నీ బలోపేతం చేయడంలో కృషి చేశానని మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కత్తి వెంకట స్వామి మాట్లాడుతూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సేవలు రాష్ట్ర ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి అవసరమని, అధిష్టానం దృష్టికి సైతం తీసుకెల్లామని అన్నారు. అనంతరం నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 312 మందికి రూ.3.10కోట్ల సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు.



## విద్యుత్ సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ నంబర్

### సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ సాలియానాయక్

**కలంజ్యోతి, జగిత్యాల :** విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన సేవలు అందించాలన్న లక్ష్యంతో ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తిన టోల్ ఫ్రీ నంబర్ 1912 కు సంప్రదించాలని జగిత్యాల సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ సాలియా నాయక్ తెలిపారు. టోల్ ఫ్రీ నంబర్ 24/7 అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. ప్రతి ఒక్క వినియోగదారుడు ఈ సేవలను వినియోగించుకోవాలన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల ఫేయిల్యూర్లు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు, బిల్లులో ఏమైనా హెచ్చుతగ్గులున్న, ఫ్యూజ్ ఆఫ్ కాల్స్, విద్యుత్ మీటర్ల మార్పు, అన్ని రకాల కొత్త సర్వీసులు, పేరు మార్పు, క్యాటగిరి మార్పు, లోడ్ మార్పు తదితర సమస్యల కోసం 1912 సంప్రదించి సేవలు పొందవచ్చునని వివరించారు. 1912 ఫిర్యాదుదారుడికి మెసేజ్ రూపంలో సంబంధిత వివరాలు అందిస్తామన్నారు. ప్రతి ఫిర్యాదులను ఉన్నత స్థాయి అధికారులు సమీక్షించి పరిష్కరిస్తామన్నారు.

## డాక్టర్ చంద్రికకు డాక్టర్స్ ఎక్సలెన్స్ అవార్డు

**కలంజ్యోతి, నిర్మల్ :** నిర్మల్ కు చెందిన ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ చంద్రికా అవినాష్ 'డాక్టర్స్ ఎక్సలెన్స్' పురస్కారాన్ని ఎంపీ రఘునందన్ రావు చేతుల మీదుగా అందుకున్నారు. గైనకాలజీ, ఇన్ఫెర్టిలిటీ విభాగంలో ఆమె 202425 సంవత్సరానికి గానూ ఈ పురస్కారాన్ని ఆమె పొందారు. ఈ సందర్భంగా పురస్కార గ్రహీత డాక్టర్ చంద్రిక మాట్లాడుతూ ఈ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచిందన్నారు.







# అక్రమ కేసులు పెడితే సహించేది లేదు

## ఎంపీ రఘునందర్ రావు

**కలంజ్యోతి, నర్సాపూర్ :** హత్నూర మండలం పరిధిలోని రెడ్డి ఖానాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్తలపై తప్పుడు కేసులు నమోదు చేసి రిమాండ్ చేసిన నేపథ్యంలో కంది జైలులో వారి పరిస్థితిని మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు తెలుసుకుని, పరామర్శించారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ కక్షపూరితంగా హత్నూర ఎస్సై బీజేపీ కార్యకర్తలను కేసులు చేసి, రిమాండ్ కు పంపించారని దుయ్యబట్టారు. గతంలో రెడ్డి ఖానాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో బీజేపీ పార్టీకి వచ్చిన గణనీయమైన ఓట్లు, బీజేపీకి పెరుగుతున్న మద్దతు దృష్ట్యా జీర్ణించుకోలేక తప్పుడు కేసులు పెట్టారని మండిపడ్డారు. ఇప్పటికైనా పోలీసుల తీరుమార్పు రావాలన్నారు. అక్రమ కేసులు పెట్టేవారిని వదిలేదని హెచ్చరించారు. ఎంపీ వెంట బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దస్ మల్లేష్ గౌడ్, నాయకులు కొండాపూర్ జగన్, నాగప్రభు గౌడ్, ఎర్ర సతీష్, రాజమల్లరెడ్డి, ప్రభాకర్, రాజు, శ్రీశైలం, మల్లేష్, సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.



# బావుల వద్ద ఫెన్సింగ్ ఏర్పాటు

**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** మండలంలోని పెద్దలింగపూర్, దాచారం గ్రామాల్లో ఉన్న మూలమాలుపుల వద్ద ఉన్న బావుల తరచూ ప్రమాదాలు జరుగతున్నాయి. ఈ నేపథ్యంలో ఎస్సై శ్రీకాంత్ గౌడ్ ఆదేశానుసారం హెడ్ కానిస్టేబుల్ బుట్టి రాజేందర్ ఆయా బావుల చుట్టూ పెన్సింగ్ ఏర్పాట్లు చేశార. ప్రమాదాలు జరగకుండా పెన్సింగ్ ఏర్పాటు చేయడంతో ప్రజలు, వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తూ పోలీసుశాఖకు ధన్యవాదములు తెలిపారు.

# తొమ్మిదో సారి అధ్యక్షుడిగా ములాసపు ఏకగ్రీవం

**కలంజ్యోతి, జగిత్యాల :**



తొమ్మిదోసారి సుతారి గుత్తేదారు భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడిగా ములాసపు రాజన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 1988వ సంవత్సరం నుంచి 37 సంవత్సరాలుగా నాలుగు పర్యాయాలు గౌరవాధ్యక్షుడిగా, తొమ్మిది సార్లు అధ్యక్షుడిగా సంఘానికి రాజన్న సేవలందిస్తున్నారు. గౌరవ సభ్యుల మద్దతుతో, సలహాలతో, సూచనలతో ముందుకు వెళ్తూ సంఘ భవన నిర్మాణం పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సహకారంతో ఫస్ట్ ఫ్లోర్ స్లాబ్ నిర్మాణం చేశామని, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సహకారంతో ప్రహరీ నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. నూతన కమిటీ కార్యవర్గ సభ్యులు అధ్యక్షులు: ములాసపు రాజన్న, లీగల్ అడ్వైజర్ రాచకొండ రామన్న, గౌరవ సలహాదారులు తూం భీమయ్య, బొక్కల నర్సయ్య, జిల్లాల పెద్దన్న, చిట్ల శ్రీనివాస్, జిల్లాల ప్రభాకర్ ఉపాధ్యక్షులు భారతపు శ్రీనివాస్, దన్నపునేని చంద్రయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బండారి మల్లయ్య , ప్రధాన కార్యదర్శి గోలి గంగారాం, సంయుక్త కార్యదర్శి భారతపు రమేష్, ప్రచార కార్యదర్శి గోలి రవి, కోశాధికారి దయ్యాల రాజేశం, ఉపకోశాధికారి గంగం లచ్చం, డైరెక్టర్లు బక్కశెట్టి రాజరెడ్డి, జిల్లాల రవి, ఓడ్నాల రాజన్న, కూసరి రాజన్న, గోనె లక్ష్మణ్, వేల్పుల దుర్గయ్య, బేతి రాజన్న, బూసి రాకేష్, భారతపు రాజన్న, దయ్యాల రాజంను ఎన్నుకున్నారు.



# కూలీలకు ఓఆర్ఎస్ పంపిణీ

**కలంజ్యోతి, భీమదేవరపల్లి :** మండలంలోని రామ్ నగర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు వంగర ప్రభుత్వ వైద్య సిబ్బంది ఓఆర్ఎస్ ప్యాకెట్లు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రూబీనా మాట్లాడుతూ, వేసవికాలంలో కూలీలకు వడదెబ్బ, అస్వస్థతకు గురికాకుండా ప్రభుత్వం తరపున ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేస్తున్నామని, కూలీలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచిం రు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం గాజుల స్వరూప, ఆశా కార్యకర్త బొంకూరి అన్నపూర్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ వేణు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.




# ఘనంగా ఐఏయూవైఎస్ఏ వ్యవస్థాపక వేడుక

**కలంజ్యోతి, భీమదేవరపల్లి :** ఐఏయూవైఎస్ఏ (ఇంటర్నేషనల్ అమావుజయ యునైటెడ్ యంగ్ స్టార్స్ అసోసియేషన్) స్వచ్ఛంద సేవా సంస్థ 3వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను, మండలంలోని వంగర పీవీ రంగారావు ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులతో పాటు హన్మకొండలోని వివిధ విద్యాసంస్థల విద్యార్థులతో కలిసి సంస్థ నిర్వహకులు ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపకులు ఎస్పీ మేస్ట్రో మార్గదర్శకత్వంలో నిరంతరం సంస్థ యువత కోసం అందుబాటులో ఉంటుందని అధ్యక్షులు తిరుమల రిషి తెలిపారు. స్థానిక గీతాంజలి మహిళా కళాశాల, సెయింట్ జాన్స్ నర్సింగ్ కళాశాల అధ్యాపకుల సమక్షంలో సంస్థ లక్ష్యాన్ని వివరించి, స్వీట్స్, మ్యాగజై పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 500 మంది విద్యార్థులు, సంస్థ సభ్యులు ఉత్సాహం పాల్గొన్నారు.



# సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో ఉగాది సంబురాలు

**కలంజ్యోతి, జగిత్యాల :** విశ్వావసు నామ సంవత్సరం సందర్భంగా తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ముందస్తు ఉగాది పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. శనివారం జిల్లా సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో ఈ సందర్భంగా ఉగాది పచ్చడి, బూరెలు పంపిణీ చేశారు. సీనియర్ సిటిజన్లకు విశిష్ట సేవలు అందిస్తున్న జిల్లాలోని 22 మంది వివిధ మండలాల సంఘాల ప్రతినిధులకు ఉగాది పురస్కారాలు, రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కందుకూరి కృష్ణారెడ్డి, అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో జిల్లా, డివిజన్, మండలాల సీనియర్ సిటిజన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

6 కలంజ్యోతి
ఆదివారం 30.03.2025 General News



## కొండగట్టు అంజన్న సన్నిధిలో భక్తుల సందడి

**కలంజ్యోతి, మల్యాల :** కొండగట్టు శ్రీఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం భక్తుల సందడి నెలకొంది. అర్చకులు స్వామి వారిని ప్రత్యేక అలంకరించి, పూజలు నిర్వహించారు. వివిధ జిల్లాల నుంచి అంజన్నను దర్శించుకొవడానికి భక్తులు తరలివచ్చారు. దాంతో ఆలయంతో పాటు, పరిసరాలు ప్రాంతాలు, కోనేరు, కళ్యాణ కట్ట, క్యూ లైన్లు, ప్రసాదాల కౌంటర్ల వద్ద భక్తులతో సందడిగ మారాయి. ఆలయ అధికారులు, అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.





## అనుమానంతో భార్యను కొట్టి చంపిన భర్త..

### భయంతో తాను ఆత్మహత్య

**కలంజ్యోతి, మల్యాల :** భార్యపై అనుమానంతో భర్త రోకలి బండతో కొట్టి చంపాడు. ఈ ఘటన జగిత్యాల జిల్లాలో శనివారం జరిగింది. మల్యాల మండలంలోని లంబాడిపల్లి గ్రామానికి చెందిన సాధువుల దుర్గయ్య (50) భిక్షాటన కోసం ఇతర రాష్ట్రాలు తిరిగి వస్తుండేవాడు. ఈ క్రమంలో భార్య రాజవ్వపై అనుమానం పెంచుకొని తరుచుగా గొడవ పడేవాడు. ఈ విషయంపై పలుమార్లు ఊరు పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టగా తనలో మార్పు రాలేదు. ఎప్పటికైనా చంపుతా అని బెదిరించేవాడు. ఈ క్రమంలో శనివారం ఆమెను చితకబాది, రోకలి బండతో తలపై గట్టిగ కొట్టాడు. దాంతో రాజవ్వకు తీవ్ర రక్తస్రావం కావడంతో కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ రాజవ్వ మృతిచెందింది. కాగా.. దాడిలో గాయపడిన తన భార్య చనిపోతుందనే భయంతో దుర్గయ్య గ్రామ శివారులో ఊరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## నాగర్ కర్నూల్‌లో రోడ్డు ప్రమాదం

### ఐపీఎస్ అధికారి సహా ఇద్దరు మృతి

**కలంజ్యోతి, నాగర్ కర్నూల్ :** నాగర్ కర్నూల్ జిల్లా అమ్రబాద్ మండలంలోని పగవరపల్లిదోమలపెంట మధ్య రోడ్డు ప్రమాదం జరిగింది. ఇన్నోవా కారు, బస్సు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో మహారాష్ట్రకు చెందిన ఇద్దరు వ్యక్తులు మృతిచెందారు. వారిలో ఒకరు మహారాష్ట్రకు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారిగా గుర్తించారు. సీనియర్ ఐపీఎస్ అధికారి, డీసీపీ సుధాకర్ పటేల్, భగవత్ కృష్ణారావుతో కలిసి శ్రీశైలం వెళ్తుండగా ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. మరో వ్యక్తి సుధాకర్ పాటేల్, తోడల్లుడు భగవత్ గా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. డీసీపీ సుధాకర్ పటేల్ మహారాష్ట్ర పోలీసు శాఖలో వివిధ హోదాల్లో పని చేశారు.

# అల్లా దీవెనలు అందరిపై ఉండాలి

### మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి

- ముస్లింల కఠోర ఉపవాస దీక్షలు ఫలించాలి
- ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకలు
- నాగర్ కర్నూల్ నియోజకవర్గ ముస్లింలకు మర్రి ఇఫ్తార్ విందు



**కలంజ్యోతి, నాగర్ కర్నూల్ :** ఆ అల్లా దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు చేసే ఉపవాస దీక్షలు ఫలించాలని అన్నారు, నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం లోని రూబీ గార్డెన్స్ హాల్ లో రంజాన్ పండుగ సందర్భంగా నాగర్ కర్నూల్ నియోజక వర్గ ముస్లిం సోదరులకు శనివారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే అల్లా బోధనలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తామన్నారు. అల్లా బోధనలు సమాజానికి ఆదర్శమైనవి, సర్వమతాలను సమానంగా చూసేదే బీఆర్ ఎస్ పార్టీ, గత ప్రభుత్వంలో కేసీఆర్ నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా, మజీద్ ఇమామ్, మోజాన్ లకు పారితోషకం అందజేశారన్నారు. దురదృష్టకరం కాంగ్రెస్ ప్రభుత్వంలో రంజాన్ తోఫా లేదు, కేవలం ఇఫ్తార్ విందులతో సరిపెడుతున్నారని మండిపడ్డారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని అందరికీ మంచి రోజులు వస్తాయన్నారు. సమాజం బాగుండాలని, ప్రకృతి కరుణించాలని ముస్లిం సోదరులు చేస్తున్న కఠోర ఉపవాస దీక్షలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు




రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికీ పౌరహక్కులపై అవగాన ఉండాలి

### జూనియర్ అసిస్టెంట్ రమేష్

**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** మండలంలోని రేపాక గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జీపీ కార్యదర్శి ఆధ్వర్యంలో గ్రామస్తులందరూ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా ప్రజలు వారివారి హక్కులను అధికారులు వివరించారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ కె రమేష్, హెడ్ కానిస్టేబుల్ బుట్టి రాజేందర్, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.





## రామన్నపేటలో ఇఫ్తార్ విందు

**కలంజ్యోతి, మల్యాల : మల్యాల మండలంలోని రామన్నపేట గ్రామంలో శనివారం సాయంత్రం రంజాన్ మాసం సందర్బంగా మాజీ సర్పంచ్ గడ్డం జలజ మల్లారెడ్డి ఇఫ్తార్ విందు స్థానిక మజీద్ లో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు మహమ్మద్ అలీమొద్దీన్, వలి మహమ్మద్, అజార్, రహీమ్, రజాక్, అజీజ్ ఉద్దీన్, రఫీ, చిన్నారులు పాల్గొన్నారు.**

కలంజ్యోతి
ఆదివారం 30.03.2025 General News


# పోలీస్ అధికారుల సేవలు స్ఫూర్తిదాయకం





**కలంజ్యోతి, జగిత్యాల :** విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని పదవీ విరమణ పొందుతున్న పోలీస్ అధికారులు ఎస్ఐ మన్సూర్ ఖాన్, హెడ్ కానిస్టేబుల్ గంగరాజం సేవలు స్ఫూర్తిదాయకమని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. శనివారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జరిగిన పదవీ విరమణ కార్యక్రమంలో ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనను సత్కరించి, జ్ఞాపికను అదనపు ఎస్పీ భీమ్ రావు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదన్నారు. విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన అధికారుల సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వేణు, పదవి విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 70 వేలకు పైగా ఫోన్లు రికవరీ

**కలంజ్యోతి, హైదరాబాద్ :** తెలంగాణ వ్యాప్తంగా భారీ మొత్తంలో సెల్ ఫోన్లను పోలీసులు శనివారం రికవరీ చేశారు. తెలంగాణ వ్యాప్తంగా చోరీకి గురైన 70,058 మొబైల్ ఫోన్లను పోలీసు శాఖ రికవరీ చేసింది. వీటిలో హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 10,861, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 9259 , రాచకొండ కమిషనరేట్ పరిధిలో 7488 పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సీఈఐఆర్ పోర్టల్ సహాయంతో సీఐడీ 70,058 ఫోన్ల రికవరీ చేయడంలో సక్సెస్ అయ్యారు. సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) పోర్టల్‌ను డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ (డీఓటీ) మొబైల్ చోరీలను ఛేదించేందుకు అభివృద్ధి చేశారు. తెలంగాణలోని మొత్తం 780 పోలీస్ స్టేషన్‌లలో సీఈఐఆర్ సేవలు అందుబాటులో ఉన్నాయి. అయితే చోరీకి గురైన ఫోన్ల గుర్తింపునకు వినియోగిస్తున్న సీఈఐఆర్ దేశంలోనే తెలంగాణ రెండో స్థానంలో ఉన్నది. ఈ సీఈఐఆర్ ద్వారా తెలంగాణలో ప్రస్తుతం రోజుకు సగటున 98.67 మొబైల్ ఫోన్లను రికవరీ చేస్తోంది. కాగా, ఈ ఫోన్ల రికవరీలో చాకచక్యంగా వ్యవహరించిన సీఐడీ అధికారులు బి.గంగారం, సైబర్ క్రైమ్ సీఐడీ, అలాగే, ఎల్ ఓపీ హేమంత్ రాథ్వే (డీడీజీ సెక్యూరిటీ)తో సహా డీఓటీ అధికారులు, పనితీరును సీఐడీ డీజీ శిఖా గోయెల్ అభినందించారు.



### పస్పుల రామును అభినందించిన

## మాజీ ఎమ్మెల్యే మర్రి

**కలంజ్యోతి, నాగర్ కర్నూల్ :** తెల్కపల్లి గ్రామానికి చెందిన హైకోర్టు అడ్వకేట్ పసుపుల రాము ఇటీవల తెలంగాణ అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో స్పోర్ట్స్, కల్చరల్ సెక్రెటరీగా ఎన్నికైనందున నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి శనివారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాది వృత్తిలో ఇంకా ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆశీర్వదించారు. కార్యక్రమంలో తెల్కపల్లి మాజీ జెడ్పీటీసీ నరేందర్ రెడ్డి, హైకోర్ట్ అడ్వకేట్ సామల ముఖేష్ పాల్గొన్నారు.



## జర్నలిస్టు బాబుకు పరామర్శ

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఇటీవల సీనియర్ జర్నలిస్టు ఎస్ ఎస్ బాబు కుమారుడు యోగి టెన్నిస్ ఆడుతూ అకస్మాత్తుగా బ్రెయిన్ స్ట్రోక్ తో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మరి జనార్ధన్ రెడ్డి జర్నలిస్టు ఎస్ఎస్ బాబుని శనివారం పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. మర్రి వెంట బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## ఆంజనేయులు కుటుంబానికి

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని 13వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తిమ్మాజి పేట పాండు మామగారైన రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్ పాలమూరు ఆంజనేయులు శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందగా మర్రి జనార్దన్ రెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శిం చారు. ఆయన వెంట నాయకులు ఉన్నారు.

## తరగతి గదులకు బోర్డుల పంపిణీ

తిమ్మాజిపేట మండలం నేరెళ్లపల్లి, ఇప్పలపల్లి గ్రామాలోని పాఠ శాలలకు కూచుకుళ్ల ఫౌండేషన్ తరుపున ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి బోర్డులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు.





## కానిస్టేబుల్ రామస్వామి కుటుంబానికి

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఇటీవల నాగర్ కర్నూల్ ఎస్పీ డ్రైవర్ కానిస్టేబుల్ రామస్వామి ప్రమాదవశాత్తు మరణించడంతో శనివారం ఆయన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను మర్రి జనార్దన్ రెడ్డి పరామర్శించారు.